గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు-దక్కన్. REGISTERED No. M. 2185

సం॥ ౨ { ప్రభవ సంవత్సర మార్గశిర శు॥ ౬ బుధవారము (౩౦ నవంబరు ౧౯౨౭) } సంచిక ౯౬

అధిక ప్రసంగాలు

జరిగిందే జరిగింది; ఇకముందు జరుగదని తలంచితే మళ్లీ మునిసిపాలిటీ హద్దునుండి ప్రముఖులకు ఆహ్వానం వచ్చింది. దానికి కొఱతా తపాల బిళ్ల అంటించి పంపుటచే ఆహ్వానం అందుకొను వారు తీసికొన వలయునా లేదా అని తడబడ పడ్డారు. కొందరు అర్ధణా చెల్లించి తీసికొన్నారు. కాని ముందు ఆహ్వానాలు పంపేవారు అర్ధణా తపాలబిళ్ల అంటించుటకు మరువ వద్దు.

* * * *

మన పురపారిశుద్ధ్య సంఘమువారు గృహములు మన్నను కాని పరిశుభ్రముగ నుంచ వలయునని శాసించినారు. గృహముల పరిశుభ్రత గూర్చి వారికీ తలంపు కలిగినందుకు ప్రశంసింప వలసినదే. కాని రోడ్లు, మురికి కాలువల పైన సంఘమువారి దృష్టి యెన్నడు ప్రసరించునో?

* * * *

ఇక మృత్యువునకు భయపడ నవసరము లేదు. ౧౫౦ సంవత్సరము లయినను బ్రతికి యుండవచ్చును. వెంటనె స్విట్జర్లండు వైద్యునిచే కనిపెట్ట బడిన "అమృతము"ను తెప్పించుకొనుడు.

* * * *

మోటారు ప్రమాదములు అరికట్టుటకు ఇదివరకొక పద్ధతి అవలంబింపబడి యుండెను. అది అంతగా బాగు లేదు. కాని కాలిఫోర్నియా నగరములో చేయుచున్నట్లు అజాగ్రతగ తోలినవారికి శిక్ష విధించుటకు బదులు ఆమోటారు బండినే ప్రభుత్వము పట్టుకొని యుంచుట మేలైనపని. కాని అతడు మరల క్రొత్త బండి తెచ్చి నడుపు చుండిన యేమి చేయబడునో విశదీకరించ లేదు కావున కష్టము.

* * * *

బీసెంటమ్మగారు దక్షిణ భారత దేశంలో అందను నగరమునుండి నూతన సంవత్సర ప్రారంభంలో ఓడదిగే సప్త ఋషులను సన్మానించ కూడదని డంకా మ్రోగిస్తున్నారు. అమ్మగారు వయోవృద్ధులయ్యు, ఈ యుద్యమానికి పూనుకొనుట ఆమెకు దేశము పట్లగల అభిమానం వ్యక్తమగు చున్నది. కాని ఇతర రాజకీయ నాయకులు పరస్పర ప్రతిపాదింపులలో, ఆగ్రహం జూపుటలో, కాలము బుచ్చుచున్నారు.

* * * *

రాయలు కమిషను గూర్చి తెల్ల ప్రభువులు ఒక చిత్రం గావించు చున్నారు. నల్లవారి ఆలోచన సంఘానికి గౌరవ మొసంగు చున్నారు. దీనికి మనలో కొందరు ఉబ్బి తబ్బిబ్బు పడకపోరు

* * * *

వారు ముందుకు వచ్చి సప్త ఋషుల నెదుర్కొనుట నిలువగ, కొంప దీర్ఘాలోచన యుంచుకొని సంఘమువారు వదులు కట్టక పోరు. ఇదివరకే సన్మానించుటకు సిద్ధముగనున్న కొందరు మహమ్మదీయులు హిందువులు కుట్రపన్నిరి చూడాలా అని అందరు విశదముగా పోరు. అంత మహాత్ము మర్వ్యసం సప్త ఋషుల నెదుర్కొనుట సాక్ష్యం యిచ్చేవారే బయలు దేరుతారు

* * * *

ఇదేకదా మనలో వున్న లోపం. ఎవరికి వారే యమునా తీరె అని అనుకొనరికే అంటారు కాదు. ఇది గ్రహించియో, దీర్ఘముగ ఆలోచించియో మన ప్రభువులు జాంఘికములకు జాకుట లేదు. సంగీతమునకు చింతకాయలు రాలునా?

* * * *

ఖిలాఫత్ మహాసభగూర్చి తంటాలు వచ్చినావి. లాహోరులో జరుపక కాంగ్రెసు వారమునందు చెన్నపురిలో జరుప వలయునని మద్రాసు వారనుచున్నారు. కొందరీసభ అనవసరమని వాదించు చున్నారు. తుదకేమి జరుగుతుందో చూడాలి.

* * * *

స్వాతంత్ర్య ప్రియుడగు సకలత్వాలా గారు రాయలు కమిషను బిల్లు ఆక్షేపించగ బాల్డ్విన్ గారు "స్వాతంత్ర్యవాది సమాజ ధోరణి" యని పరిహసించినారు. చూచితిరా. తెల్లవారి స్వాతంత్ర్య ప్రియత్వము.

విచిత్రవృక్షములు

పాశ్చాత్యులకు 'వృక్షోత్పత్తి' అను గ్రంథమందు ఇటీవల జర్మన్య అను వారొకరు వృక్షజాతులలో కొన్ని వింత విషయములిట్లు వ్రాయుచున్నారు

ఈలవేయు చెట్టు

దీనినే "విజ్లింగ్ ట్రీ" అనెదరు. ఇటీవలనే దీనిని ఫ్రాన్సు దేశములో పెంచుట ప్రారంభించిరి. ఈ చెట్టు ఆకులకు కన్నములుండును. దీని గుండా గాలి నిరంతరముదూరి అపూర్వమగు గానము బయలుదేరును. మొదటి పర్యాయము విన్నప్పుడు భయంకరముగా నుండును. ఈ కన్నములను పురుగులు సదా చేయుచుండునట. అరబ్బులీ చెట్టును "సోఫార్" అని పిలిచెదరట. 'సోఫార్' అనగా పిల్లనగ్రోవి యని అర్థము. ఈ శబ్దమువిన్న ఒడలు కంపించును. "బర్బడోస్" 'మడాగాస్కర్' దేశములందు 'ఆకేషియా' చెట్టుగా దీనిని వాడుచున్నారు. యూరోపియనులు దీనికి 'విజ్లింగ్ ట్రీ' అని పేరిడిరి. మనలో సంగీతపు చెట్లులేని ఉన్నవి కాని ఆకులందట్టి రంధ్రములుండవు. వాటి నేమనిన సరగుడు చెట్లు అనెదము.

అక్ష్సైసంట్ ట్రీ

ఇది యింకను అద్భుతమగు చెట్టు. క్యాలిఫోర్నియా, నివేడా, ఆరిజోనా దేశములందు దీనిని 'యాంగ్రీట్రీ' అనెదరు. ఇది ౧౦ నుండి ౨౦ అడుగుల పొడవుండును. గాలివచ్చి కదిపిన, లేక అకస్మాత్తుగ, అనిష్టతను చూపుటకు శంకించును. ఆకులన్నియు జలజల కదిలి ఒక విధమగు శబ్దము నలుదిక్కుల వ్యాపించును. వాయువంతయు భరింపరాని దుర్గంధముతో నిండిపోవును. మనలో గూడ 'అత్తిపత్తి' చెట్టుకలదు దానిని ముట్టుకున్న ఆకులన్నియు ముడుచుకొనును

అగ్ని పర్వతపు చెట్టు

ఇది జపానులో నుండును. సూర్యాస్తమయ సమయమున చెట్టుచివరనున్న కొమ్మలనుండి తెల్లని పొగ కాన్పించును. పొగలు క్రమ్ముటకు కారణము తెలియును గాని చూచుట కద్భుతముగ నుండును. బాగా పెరిగిన చెట్టు ౬౦ అడుగుల ఎత్తుండును. సూర్యాస్తమయమునకు ముందు ఏకొమ్మనుండియు గూడ యిట్టి పొగ కాన్పించదు.

బర్నింగ్ ట్రీ

అనగా అగ్నివృక్షము. ఆకుల ప్రాంతమున చుట్టు కొన్ని గ్రుచ్చుకొను ముండ్లుండును. రోమముల బోలియుండును. ఎఱ్ఱగా కాలిన సూదులవలె ముట్టుకున్న ముట్టిన కాలును. ఆ బాధ శరీరమంతయు ప్రాకి ౧౦ రోజులవరకు బాధపెట్టును. మనలో దురదగొండి పొదల తీవ్రతనంత యెక్కువగాని కాదు

సోడాదారము నిచ్చు చెట్టు

మెక్సికోలో సోడాదారము నిచ్చు చెట్టున్నది దీనికి [illegible] అనుచున్నారు. [illegible] దీని [illegible] ప్రతిదినము [illegible] ముళ్లు ఉండును. రెండు మూడు రోజులకు దీని శాఖలనుండి తియ్యగానే బాలసిద్ధమైన సారము వంటి సార మనువుగా బయలుదేరును

సిరాచెట్టు

దీనినే ఇంకుట్రీ అనెదరు ఇది కొలంబియాలో నున్నది. దీనినుండి ఎర్రని రసముద్రవించును. కలము ముంచి వ్రాసిన కొంతకాలము పిదప వ్రాసిన ఎర్రని అక్షరములు నల్లగా మారును.

కాంపస్ ట్రీ

దీనినే నారికప్పిన త్రోవజూపుచెట్టు అందురు. పచ్చని పూలుండును. ౮ నుండి ౯ అడుగుల ఎత్తు. ఆకులు ఉత్తరముగను, దక్షిణముగను చూపును. దూర పాశ్చాత్య దేశములలో పెరుగును.

ట్రావెలర్స్ ట్రీ

ఇది మడగాస్కరులో నుండును ప్రతి ఆకు అడుగున నీరుండును. తియ్యగా చల్లగా నుండును. ఒక్కొక్క ఆకు అడుగున 1/4 గాలను ఉండును. ప్రతి చెట్టులో అధమము ౮ ఆకులుండును.

పరిహాసముచేయు చెట్టు

దీనినే క్యారికేచర్ ప్లాంటు అందురు. నలుపుతో కూడిన ఆకుపచ్చని ఆకులమీద వింతయగు పచ్చని గుర్తులుండును. ముఖచిత్రములు ఆకులమీద కాన్పించును.

హిందూ దేశములోగల వింతచెట్లు

సుదర్శన

ఇది జంబూద్వీపములో నున్నది. భూమినుండి మిన్ను ముట్టినట్లు పెద్దగా, ఎత్తుగా పెరుగును. పండ్లు చాలా గొప్పవి. అవి భూమిమీద పడగానే పెద్ద పెద్ద శబ్దములు కలుగును. చెట్టునుండి క్షీరములు కారును. పండ్లనుండి కారుచుండు రసము ప్రవాహముగా ఉత్తరకురు క్షేత్రమువరకు పారును. [illegible] త్రాగిన వారికి ఆకలి దప్పులు కలుగవు. [illegible] యౌవనులుగా నుందురు.

(మహాభారతము భీష్మపర్వము ౭)

సోమలత

దీనికి ౧౫ ఆకులుండును. శుక్లపక్షమునుండి దిన మొక్కొక్క ప్రకారము రాలుచు అమావాస్యకు చెట్టులో నొక్క ఆకుగూడా నుండదు. మరల అమావాస్య నుండి దినమునకొక్కొక్క ప్రకారము మొలచుచు పున్నమకు ౧౫ ఆకులు సరిగానుండును.

సోమనామౌషధిరాజః పంచదశపర్ణః
ససోమ ఇవ హీయతే వర్ధతే చ

(చరకసంహిత చికిత్సాస్థానము)

ఇది పెరుగుస్థలములు సుశ్రుతములో వివరింపబడినది —

అర్బుద మహేంద్ర మలయ, శ్రీపర్వత దేవగిరి, దేవసహ, పారియాత్ర వింధ్య, దేవ సుందర సింధు నదీతీరములు, కాశ్మీరము దీని నమూలము [illegible] దీని పంచగవ్యముతో కలిసిన చిటపిటమని శబ్దము చేయును

(ఋగ్వేదము ౯ మండలము)

అంకోల చెట్టు

దీని విత్తనములు స్త్రీ తడిపిన వెంటనే మరల చెట్టునకెగిరి పుష్పస్థానమును చేరును.

(శివానంద లహరిలో 'అంకోలం నిజబీజ సంతతి' అనే శ్లోకము చూడుడు)

దీనినే ఊడుగ చెట్టనుచున్నారు. కాని విత్తనములు క్రిందపడి మరల ఎగురవు.

జ్యోతిష్మతి

ఇది తీగచెట్టు రాత్రివేళ యీచెట్టు స్వయం ప్రకాశమానమగుచున్నది. ఇది హిమాలయములలోని ఇంద్రకీల పర్వతము నందున్నది.

గ్రహవిమాన గణానభితో దివం
జ్వలయతౌషధి జేనకృశానునా
ముహురనుస్మరయన్త మనుక్షపం
త్రిపురదాహ ముమాపతి సేవినః.

(భారవి ౫ సర్గ ౧౪)

జగజ్జెగంటి చెట్టు

దీని కొమ్మలు, మనిషి కనబడిన వెంటనే తో కదలి ఒకటి కొక్కటి కొట్టుకొనును. మైసూరు యిలాకాలోని బాబా బుడాన్ కొండలలో నున్నది

అదృశ్యకతనువు

ఈ చెట్టు చేతిలో పట్టుకొన్న మనిషి కనబడడు. ఇది శ్రీకాళహస్తికి ౩౦ మైళ్ల దూరములో నున్న వెల్లిగిరి కొండలలో నున్నది.

కాని యీలాంటి ప్రభావౌషధులు యీ క్రింది గుణములు కలవారికి కాన్పించవు

శ్లో॥ నతాజ్ఞాపత్యస్య ఫరిష్టః
కృతఘ్నశ్చాపి మానవః
భైషజద్వేషి నర్శాపి
బ్రాహ్మణద్వేషి నస్తథా సుకృతః

(భారతి.)

వర్ణాశ్రమ ధర్మమును కలుషిత మొనరించుట

గాంధి మహాత్ముని ప్రధాన వ్యాసము

శంబూకుడను శూద్రుడు తపము చేసినందులకు శ్రీరామచంద్రుడతనిని సంహరించెనను గాథ మనకు ప్రస్తుతము. అది పౌరాణిక గాథ మరి ధర్మములతో దాని కెట్టి సంబంధమును తెలియదు. అదియంతయును ఊహ కల్పితయే కావచ్చును. కావున నేను దానికెట్టి విలువయు నొసంగను.

వర్ణము ఆశ్రమము అనునవి రెండు భిన్న శబ్దములు. వర్ణ ధర్మము ప్రతి మనుజుడును తన పెద్దలవలంబించుచున్న వృత్తినే అవలంబింప వలెనని విధించుచున్నది. ఈ ధర్మము మానవ సంఘమున కంతటికిని గూడ వర్తించును. దాని నుల్లంఘించినచో మహానర్థములు కలుగుననుటకు ప్రస్తుతము మన మనుభవించుచున్న దైన్యమే నిదర్శనము. మానవులలో హెచ్చుమంది అప్రయత్నముగానే తమ పెద్ద లవలంబించు చుండు వృత్తినే అవలంబించు చుందురు. ఈధర్మమును కనిపెట్టి దానిని కొనసాగించినందున హిందూమతము మానవ సంఘమునకు మహోపకార మొనరించెను. ఇతర జంతువులకును మానవులకును గల భేదమేమనగా భగవంతుని తెలిసికొనవలెనని కోరి ప్రయత్నించుటయే. ఈ ప్రయత్నమును చేయగోరువారు తామేవృత్తి నవలంబింప దగునను విషయమును నిర్ణయించుకొనుట కధిక కాలమును వినియోగింపగూడదు. తన పితృ పితామహాదు లవలంబించుచున్న వృత్తి నవలంబించుటయే శ్రేయోదాయకము. అవ్వృత్తి నవలంబించుచు తీరిక కాలమునంతను బ్రహ్మజ్ఞానమును బడయుట కొరకు వినియోగించు చుండవలెను.

ఈ రీతిగా స్వకులాచారముల ననుసరించుచుండినను ఉచితముగ మానవసేవ చేయుచునే యుండవలెను. వాదకర్ణిగారు బ్రాహ్మణుడు, నేను వైశ్యుడను. అయిన వకుల్గా సంగు ధనముతో నే జీవయాత్రను గడుప వలెను. నేను సరకులను విక్రయించి జీవింపవలెను కాని ప్రతిఫలము నపేక్షింపకుండ మేమెట్టి మానవ సేవనైనను చేయుచుండ వచ్చును. ఉపచార కర్తృత్వము, పరిచర్య మున్నగువాని నన్నిటిని చేయవచ్చును. ఈవర్ణ ధర్మమునందొక వర్ణమునకంటె మరియొక వర్ణమున కెట్టి ఆధిక్యతయును లేదు. నిశ్చయముగా జరుపబడిన స్వాత్ములనైయును గౌరవ నియమునే. ఏ వృత్తియు నధికమైనదియును లేదు. బ్రాహ్మణుని కెట్టి గౌరవమో మలమును ఎత్తువానికి నట్టి గౌరవమే కలదు. హిందూమతమునందు జీవిత ప్రశ్నల కన్నిటికి విధులే [illegible] మనో మహాయోగులను [illegible] మహాత్ములు [illegible].

ఏకాలమందు హిందూ మతమునకు కళంకము కలిగినదో అప్పుడే అగ్రగణ్యము అంత్య వర్ణములకు విభేదము తెచ్చి పెట్టబడెను. హిందూమత కర్మలన్నియును త్యాగపూర్ణములుగా నున్నవి. అట్టివో నట్టి [illegible] అహింసయే ప్రధానము [illegible] [illegible] తెలుపుకొనుచున్నాను.

ఈరీతిగా స్వకులాచారముల ననుసరించు చున్నచో తమ కాలము [illegible] మును బడయవలెనని తెలియుటకే అవకాశ ముండదని కొందరందురు గాని యది సరియైన అభిప్రాయము గాదు. ఈ వర్ణ ధర్మమువలన మానవ సంఘమున వృత్తులను గూర్చిన స్పర్ధయే యుండదు. ప్రశాంతముగ పామరత్వము నెఱుకొనును. మానవుడు లాకించదగినది బ్రహ్మజ్ఞానమే గాని మరేదియును కాదుగాన దానిని పొందనాశించుటకు కావలయునంత అవకాశ ముండును. నేడు మనము ప్రధానమగు బ్రహ్మజ్ఞానమును పూర్తిగా పరిత్యజించి క్షణికములగు లౌకికములందె నిమగ్నులమై యున్నాము.

ఈ వర్ణ ధర్మమున భోజన ప్రతిభోజనములకును సంబంధ బాంధవ్యములకును యెట్టి అభ్యంతరమును లేదు. వర్ణ సాంకర్యము కలుగకుండుటకే యీనియమము లిట్టివి యేర్పరుప బడియుండును. వివాహ నియమములు యింద్రియ నిగ్రహమునకు సహాయకములు. భోజన నియమములు పారిశుద్ధ్యమున కవసరము. వర్ణములలో గల భేదములను బట్టియు భోజన నియమము లవసర మగును. కాని వీని నుల్లంఘించినంత మాత్రమున బహిష్కరింప గూడదు. వర్ణములు నాలుగే యుండెను. అవిభజనము చాల సముచితమైనదే. కాని వర్ణ ధర్మములో నిది యొక భాగము కాదు. మట్టి పనివాడును కమ్మరియును కూడ వైశ్యులే యనబడ దగినను వారి వృత్తులు భిన్నములే యగును.

ప్రస్తుతము వర్ణవిభాగములు కలుషితములైనవి గాన వానికివివరమున్న సేవలవే యుంచగూడదు. ప్రజలు మా వ్యాఖ్యానమును స్వీకరింపరుగాని మా అభిప్రాయము నాధారముగా చూపుచు యిప్పుడున్న దురాచారములనే సాగించు చుందురు. ఇప్పుడు వర్ణ నియమము లతిక్రమనములుగా నున్నవి. దౌర్జన్యము ప్రబలముగా నున్నది" అని ద్రవిడ రాష్ట్రమున పలువురు తెలిపిరి. ఈ ఆక్షేపణలు వర్ణ ధర్మమునకు వర్తించవు గాని యిప్పుడు దానికి కలిగిన సాంకర్యమునకు మాత్రమే వర్తించును. వర్ణధర్మము మానవ నిర్మితము కాదు గాన దానిని నిర్మూలించుట అసంభవము.

ఇప్పుడు ప్రత్యేక వర్ణము వారును స్వధర్మముల నుల్లంఘించుచునే యున్నారు. కొన్ని వర్ణముల వారు జన్మమును బట్టియే ఆధిక్యతను కోరుచున్నారు. తదితర వర్ణములవారట్టి ఆధిక్యత నంగీకరింప మనుచున్నారు. [illegible] ఆది [illegible] యుండును గాని కేవల రూపకముగా సాగుచుండును. దాని నుల్లంఘించినచో వినాశనమే గతియగును. నేడు మనము మన బలమునకే ప్రాధాన్యము నిచ్చుచున్నాము గాన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బ్రాహ్మణ [illegible] [illegible] బ్రాహ్మణులుగా [illegible] [illegible] వర్ణము [illegible]

గిన సాధన సకలో పయుక్తముగ నుండెను. సంఘ నిర్మాణము ప్రశాంతముగా జరుగవలెనని నేనెట్టి నుద్దేశముతో [illegible] క్రింది మెట్టుననుండు వారలకు [illegible] ఆటంకము [illegible] వారలకు ధైర్యము కలుగదు. వారిప్పుడు సంఘ వినాశమునకు గడంగుచున్నారు. హిందూమతమున అస్పృశ్యులను తెగయే లేదు. కావున శూద్రులే యగుదురు. అప్పుడే శూద్రవర్ణము నుండి క్రమముగా పరిశుద్ధులగు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య వర్ణము లేర్పడును. వారికి వృత్తులు మాత్రమే వేరుగా నుండును. గాని మరెట్టి తారతమ్యము నుండదు. బ్రాహ్మణుల సంఖ్య కొద్దిగానే యుండును. క్షత్రియుల సంఖ్య అంతకంటెను గూడ తక్కువగానే యుండును. వారు నిరంకుశాధిపతులుగా నుండరు. పరాధీనులుగను నుండరు. సంఘ సంరక్షణ దీక్షితులై అందుకు ప్రాణముల నర్పించుటకు గూడ సంసిద్ధులుగా నుందురు. శూద్రుల సంఖ్యగూడ మిక్కిలి తక్కువగానే యుండును. వీలునుబట్టి సక్రమముగ పొందిక వ్యవస్థలో ప్రజలు వరులపై నాధారపడుట చాల అరుదుగా నుండును. వైశ్య వర్ణమున నన్ని వృత్తుల వారు చేరియుందురుగాన నా వర్ణమువారి సంఖ్య మిక్కిలి హెచ్చుగ నుండును. వ్యవసాయము, వాణిజ్యము, పశురక్షణము కమ్మరము మున్నగు వన్నియును వైశ్య ధర్మములలోనే చేరును. ఇది అసాధ్యమగు సూచనగా తోచవచ్చును గాని యిప్పుడట్టి నియమము లేకుండ విశృంఖలముగా నున్న వర్ణ వ్యవస్థకంటె యిదియే చాల వాంఛనీయమైనది. సంఘము దీనిని నేడే ఆమోదింప కున్నను వ్యక్తులీ విధానము ననుసరించుచుండుట కెట్టి ఆక్షేపణయును లేదు. ప్రతి సంస్కారమును మొదట అల్ప సంఖ్యాకుల వలననే అనుష్ఠింప బడును గాని క్రమముగా దానికి గల సత్తావ సంస్కరణ సామర్థ్యమును బట్టి అది క్రమముగా సంఘమునందు వ్యాపించు చుండును.

వివిధ విషయములు

సింహళ రాయబారి కమిషన్

ఈ కమిషను యెదుట సాక్ష్య మొసంగుచు సింహళ జాతీయ మహాసభాధ్యక్షులు ద్వంద్వ ప్రభుత్వ మక్కరలేదని తెలిపిరి.

గాంధీ మహాత్ముడు

మహాత్ముడు మద్యపాన నిర్మూలనోద్యమమునకు జన్మస్థానమగు పండరాకు వెళ్లెను. ఒక గ్రామమున నేత పాఠశాలకు పునాది వేసెను. మహీంద్రా కాలేజి దర్శించి అచట విద్యార్థులకు మాతృభాషయందే విద్య గఱపుటకు బోధించెను. మాతృభాషతో పాటు సంస్కృతము బోధించవలెననియు, మత విద్య కళాశాలయందు చెప్పుచుండుట ప్రశంసనీయమనియు, వాక్రుచ్చిరి. జాతీయ మహాసభ వారి సన్మానమునకు ప్రత్యుత్తరమొసంగుచు స్వపరిపాలనము ఒకరిచే ప్రసాదింపబడునది కాదనియు, స్వయముగా సాధింపవలయుననియు నుడివిరి. ౨౮ వ తేది కొలంబో చేరిరి. అచట యువజన బౌద్ధ సంఘ సభయందు బౌద్ధుడు, బౌద్ధమత యుత్కృష్టతను గూర్చి యుపన్యసించెను. ౨౯ వ తేది కొంచెలు హాల్లో కడపటి బహిరంగ స్వాగత మొసంగబడినది. ఇక తాము సింహళములో నుండుట చాలనియు, ఉత్కృష్ట రాష్ట్రము చాల కష్టములను పొందెనదనియు, కాన సింహళము వీడు చున్నామనియు, ఇట్టి విషయము లెన్నటికి మరువననియు, మద్యపానము జయించవలెననియు, ఖద్దరు ధరించవలెననియు, సూచించిరి. ఆదే రాత్రి జాఫ్నాకు బయలు దేరిరి. అటునుండి భారత దేశమునకు ౨౯ వ తేదిని వెడలిరి.

బులుసు సాంబమూర్తిగారు

వీరును, ఎం. కె. ఆచార్య గారును, చెన్నపురియందు నీలు సత్యాగ్రహమును గూర్చి యుపన్యసించుచు నీలు సత్యాగ్రహము స్వాతంత్ర్య సమరమునకు ప్రథమ ద్వారమనియు, భారతీయులు బ్రిటిషు నిరంకుశాధికార చిహ్నములు రూపుమాప వలయుననియు, యుద్బోధించిరి.

స్వదేశ సంస్థాన పాలితుల సభ

ఈ సభ చెన్నపురియందు కాంగ్రెసు వారమున జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ సభకు ప్రధాన కార్యదర్శి కె. టి. మాత్యూసు గారు. ఈ సభయందు నరేంద్ర మండలమను పేరుతో రాజోప్రస్వపరిపాలనమందు స్వదేశ ప్రభు పాలితులకు కొంత ప్రాధాన్యమొసగబడుట గూర్చియు చర్చించబడును. స్వదేశ సంస్థానము లన్నింటికిని సంబంధించు అఖిల భారత విషయములు, నాలోచించబడునని తెలియుచున్నది

ఆంగ్ల యుద్ధ మంత్రి

ఈనెల ౨౮ వ తేది సర్ లామింగ్టన్ వర్థింగ్టన్ ఎవాన్సు ప్రభువుగారు భారత దేశమునకు బయలుదేరిరి. [illegible]

సంస్కారవ సమస్యలు

కలకత్తా విశ్వవిద్యాలయోపాధ్యక్షులగు [illegible] నివ్వనున్న ఉపన్యాసమందు సాంఘిక సమస్యలే రాజకీయ స్వాతంత్ర్యమునకు దారి చూపవలయుననియు. మాతృ మహిళా న్యాయశాస్త్రములో సరి సమానము ప్రభుత్వముచే సమాన రక్షణమనియు, భారత దేశమునందే సమస్త హక్కులు చేరవలెననియు, వాక్రుచ్చిరి.

బొల్కాను ఉపద్రవము

లిథూనియా సరిహద్దు ప్రాంతమున అల్లరి మూకలకు పోలీసు వారికిని పోరాటము జరిగినది. అందుచే లిథూనియా మంత్రి నానారాష్ట్ర సమితికి పోలెండు దౌర్జన్యము గూర్చి తెలిపెను.

కపుర్థలా మహారాజుగారి స్వర్ణోత్సవము

కపుర్థలా మహారాజుగారి స్వర్ణోత్సవము మహా వైభవముగ జరుప బడినది. ప్రజా క్షేమము కోరుచు వారు సందేశము నంపిరి. గొప్పసభ చేయబడినది. అందు వారు గత ౫౦ సంవత్సరముల పరిపాలనా చరిత్ర వివరించిరి. ఆ సభయందే చక్రవర్తిగారి యాజ్ఞాను సారము తాము మహారాజాగారికి జి. బి. ఇ. బిరుదమును, వారి మంత్రికిని, సైనిక కార్యదర్శులకు ఒ. బి. ఇ. బిరుదుల నొసంగు చున్నామని ప్రకటించిరి

బ్రిటిషు యూనియన్ కాంగ్రెసు

ఈ సమావేశము కౌన్పూరు నందు జరిగినది. సి. యఫ్. ఆండ్రూసుగారు అధ్యక్షులుగను, యన్. జోషిగారు ప్రధాన కార్యదర్శిగను, నానారాష్ట్ర కార్మిక మహాసభకు చమన్ లాలుగారు ప్రతినిధిగను, ఎన్నుకొన బడిరి.

జలదూత

[illegible] సింధియా నావిగేషన్ కంపెనీ వారు క్రొత్త నావ చేయించిరి. దాని ప్రారంభోత్సవము పండిత మోతీలాలు నెహ్రూగారు సలిపిరి. ఈ నావ [illegible] టన్నుల బరువు మోయగలుగును.

"భారత మాత"

శ్రీమతి చంద్ర సావిత్రి లక్ష్మనపాలు బి. ఏ. గారు మిస్ మేయో గ్రంథమునందలి విషయములు ఖండించుచు దానికి జవాబు హిందీ భాషలో వ్రాసినారు. ఈ పొత్తము డిసెంబరు ౨౦ తేది నాటికి ప్రకటింపబడును. కాంగ్రెసు దినములలోన లభించును.

దక్షిణాఫ్రికా భారతీయులు

నేటాలు భారతీయ సంఘము వారు బహిరంగ సభ జరిపిరి అందు భారతీయుల సంఘము రాజకీయ రంగమునందు కృషి సలుప వలయుననియు, భారతీయుల హక్కులు కాపాడ వలయుననియు సూచింపబడెను. నిరుద్యోగులగు భారతీయులకు పని కల్పించ వలయుననియు, భారతీయుల హక్కులు అధికారులకు నివేదించుటకై యొక సంఘము స్థాపించ వలయుననియు, లాలాలజపతి రాయి, జిన్నా, శాస్త్రి హిందూ మహమ్మదీయ ఐకమత్యమునకై ప్రయత్నించుటకు పూనుకొన వలయుననియు, తెల్ల వారితో [illegible] కమిషను గూర్చి [illegible] తీర్మానములు గావింప బడినవి.

కార్మిక పరిస్థితులు

భారత దేశమునందలి కార్మిక పరిస్థితులు నాగరికతకు అవమానకరములనియు [illegible] ధనవంతుల ద్వారా జరుగు [illegible] పర్సెల్ గారు సూచించిరి

ఇటాలీలో [illegible]

ప్రతినిధుల సభయందు [illegible] ఇటాలీ [illegible] సంధి పత్రము సంతకము చేయబడినది.

బ్రిటిషు కార్మికుల సందేశము

ఇండియా ట్రేడు యూనియన్ కాంగ్రెసునకు బ్రిటిషు కార్మికులు తమ సౌభ్రాతృత్వ సందేశము నంపిరి. పర్సెల్ గారు ఇండియా యొక్కయు, ఇంగ్లాండు యొక్కయు, కార్మికులు తమ యజమానులతో పోరాడ వలయునని యుద్బోధించిరి.

రేల్వే పనివాండ్ర దుస్థితి

రేల్వే పని పాలనాధ్యక్షులు పనివాండ్రను తగినన్ని తీసికొనుటకు ప్రవేశించుచున్నదనియు, ఆకారణముగ పనివాండ్రను తొలగించుటయు, పనివాండ్రను తగ్గించుటయు, అపాయము కలుగుననియు, గిరిగారు సూచించుచున్నారు.

దేశీయ సంస్థానములలో నూలుపరిశ్రమ

దేశీయ సంస్థానములలో ఖాదీపని తృప్తికరముగ నున్నదనియు, అచట నుత్పత్తి చేయబడు ఖాదీ అక్కడనే యుపయోగమునకు దేవలయును. సంస్థానములందలి అధికారులకు యీ యుద్యమము రాజకీయము కాదని యొప్పించిరి మరియు, తామీ ప్రచారము అచట గావించుచున్నామని తెలిపిరి.

నానారాష్ట్రసమితి ఆరోగ్యశాఖాధిపతులు

ఆరోగ్య శాఖాధిపతులు [illegible] జనవరి ౨౦ తేది ఢిల్లీకి వచ్చెదరు. అచట సమావేశమై ఆలోచన చేయుదురు. అటుపిమ్మట [illegible] వారు ఇచటి ఆరోగ్య పరిస్థితులగూర్చి తెలిసికొనుటకు పర్యటనము చేయుదురు.

శ్రీనివాస అయ్యంగారి సందేశము

కాంగ్రెసు అధ్యక్షులగు వీరు ఇంగ్లండునుండి అన్ని పక్షములవారు భారతీయులలో స్వరాజ్యాగ్ని [illegible] చేసిరనియు, కనుక రాయలుకమిషను [illegible] భారతదేశ మంతటను వారితో కలసి పని చేయవలయుననియు, కోరుచున్నారు.

విలేఖరులకు సూచన

[illegible] (కమురీర్షము) [illegible] ౩ విద్య (ప్రకటింపబడు [illegible]) [illegible]

౫ బహిరంగసభ ప్రకటింపబడవలెను [illegible] విచ్చేసి [illegible] యున్నారు

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర మార్గశిర శు|| ౬

బుధవారము.

దేశభాష

ఈ నవయుగమున దేశభాషలద్వారా విద్యగఱపవలయునని నొక యుద్యమము బయలుదేరినది. ఇయ్యది భాషా కోవిదులచే ఆమోదింపబడినది. తదనుగుణ్యముగ నీ విధానము విదేశములందవలంబింపబడినది. భారతదేశమీ పద్ధతి ప్రవేశపెట్టుటకు వాంఛించుచున్నది. కాని విదేశ ప్రభుత్వమంగీకరించకున్నది. సిలోనునందు మహిందా కాలేజి విద్యార్థుల నుద్దేశించి మహాత్ముడు వెలిబుచ్చిన అభిప్రాయము గమనింప దగియున్నది.

“నేను విద్యావ్యాప్తికై తెలిసిన చాలసనము వ్యాసముల వలన బయటపడుచున్నది. ఆంగ్లేయ రీతుల విద్య ఆలక్ష్యమగుచున్నది. నిరక్షరాస్యము నశింపనిదో రాజ్యతేకముగ నపశక్తికి పాలయ్యెదరు. పిల్లలకు దేశభాషలోనే విద్యనొసంగ నేర్పవలెను. అన్యదేశభాషలో విద్య నేర్పుట ఆత్మహత్య చేసికొనుటయే యగును. అన్యదేశభాషలో విద్య నేర్పుటవలన స్వతంత్రశక్తి నశించుచున్నది. ఈ పద్ధతి జాతీయముగ మిక్కిలి హానికరము.”

హిందూస్థానమునందు క్రమపద్ధతిపైన విశ్వవిద్యాలయములు స్థాపింపబడి డెబ్బది యేండ్లు గడచినవి. ఈ విశ్వవిద్యాలయములన్నియు అన్యదేశభాషలోనే మన బాలురకు విద్య గఱపుచున్నవి ... నేటికియే యున్నది. ఇంత కాలమున భారతదేశములో ఇంగ్లీషు భాష వచ్చినవారి సంఖ్య బహుస్వల్పమనియే తేలినది. ఏబది సంవత్సరముల కృషివలన ఈ ఫలితము ... ఒక దేశమునందు ... కొంతమంది విద్యావంతులగుట కెన్ని సత్సంగములు ... పడును. ఏకోటి వారొచ్చిరి ... అన్యదేశభాషలో ... ఉపయోగము ... విశ్వవిద్యాలయ ధర్మములు ... కావలయునన్న మొన్ని వేల రూపాయిలు వెచ్చించవలసియున్నదో అనుభవము తెలుపుచున్నది. విద్యార్థి స్వతంత్రశక్తి వృద్ధి బొందుటలేదు. అన్యభాష అలవరచుకొనుటలోనే కాలము గడచుచున్నది. దేహబలమును, మనోబలమును క్షీణించుచున్నది. జాతీయాభివృద్ధి కలుగుటలేదు. ఈ లోపములన్నియు గ్రహించియే మహాత్ముని బోలు భాషాప్రకాండులు దేశభాషలద్వార విద్యగఱపవలయునని ప్రబోధించుచున్నారు.

ప్రస్తుతము దేశభాషల ద్వారవిద్యగఱపుటకు కొన్ని ఆటంకములు గలవని కొందఱి అభిప్రాయమైయున్నది. ఒకటి ఒక రాష్ట్రమునందు రెండు మూడు దేశభాషలు వాడుక యుండుట. రెండవది దేశభాషలలో ఉన్నతవిద్య గఱపుటకై పఠనీయ గ్రంథములు లేకుండుట. మొదటి కారణము భాషాప్రయుక్త రాష్ట్రవిభజనము వలన తొలగిపోగలదు. రెండవది ఆయా భాషలకు ప్రాముఖ్యము నిచ్చిన పఠనీయ గ్రంథములు సిద్ధమగును. అయినను మరియొక సందేహము కొందఱికి గలదు. ఆంధ్రభాషా ద్వార విద్య నభ్యసించినవాడు కలకత్తా నగరమునందో, బొంబాయి నగరమునందో ఉద్యోగము సంపాదించ గలిగిన వాని గతియేమి? ఒక దేశభాష మూలమున విద్యనంతయు నేర్చిన తప్పక భారతదేశమునంతటికి హిందీ భాషయో, లేక ప్రస్తుతమున్న నింగ్లీషు భాషయో నిర్బంధముగ నుండును. అట్టిచో మొదటి రాష్ట్రేతరమునందిది ఉపయోగపడును.

ఈ విషయములు దృష్టియందుంచియే దినానుయములగు మన ప్రభుత్వమువారు ఉస్మానియా విశ్వవిద్యాలయమును స్థాపించి దేశభాషయగు ఉర్దూద్వార విద్యగఱపుచున్నారు. ఈ పద్ధతి వలన నెట్టి లాభము కలుగుచున్నదో వివరింప నవసరము లేదు. ఉర్దూ భాష నిజాం రాష్ట్రములోని ప్రజలందఱి యొక్క దేశభాష గాక పోయినను, ప్రజల కోరినచో దయామయులగు మన ప్రభుత్వము వారు ముందు వారి వారి భాషలకు ప్రాముఖ్యము నొసంగెదరని యిచ్ఛ కలదు. ఈశ్వరుడీ సంకల్పము నెరవేర్చుగాక!

బ్రిటనులో బాల్యవివాహములు

ఇంగ్లండులో ప్రస్తుతము వివాహనియమము బాలురకు గరిష్ఠ ... సంవత్సరములు ... బాలికలకు ... అందువల్ల మహా ... పూరికి ౧౬ సంవత్సరములకు వివాహము నిర్ణయించుటకై కోరుచు ... స్త్రీలు హోం సెక్రెటరీ గారి వద్దకు రాయబార మంపెదరని వార్తలు వచ్చుచున్నవి. హోం సెక్రెటరీగారు నూతన విషయములు సంభవించకున్న తాము చట్టము మార్చుట కనుకూలురుగ నున్నామని నుడివిరి. నాగరికతకును స్వాతంత్ర్యమునకును నిలయమగు ఇంగ్లండునందే బాల్యవివాహములు జరుగుచుండ హిందూ దేశమును నిందించుటేల?

శ్రీ జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలి హైదరాబాదు

ఈమండలి 21-11-27 మొదలుకొని 23-11-27 వరకు పటాన్‌చెరువు కర్మఘాట్టు, ఇబ్రహీంపట్టణ పురములకేగి నగర సంకీర్తన గావించుటయే గాక ఉపన్యాసములద్వారా అహింసా ధర్మమును ప్రజలకు బోధించెను. 23-11-27 న ... సోదరులగు శ్రీ మాటూరి బలరామయ్యగారి ప్రయత్నమువలన ... అచ్చట హిందువుల గ్రామములో ఒక చిన్న సభ కూర్చి అహింసా ధర్మమును బోధించవలయునని కోరినందున ఈమండలి అచటకేగి భజనయు, యుక్తియుక్త ఉపన్యాసములద్వారా అహింసా ధర్మము ప్రజలకు బోధింపబడెను. వారిలోనుండి ఇద్దరు రాజపుత్రులు శ్రీ గుమ్మడి సీతారామరాజు శ్రీ ... జయ్యగారు నిరతము దేవతలకు పశువుల నిచ్చుటయే గాక పశువులను గూడ తమ హస్తములతో హింసించమని ప్రతిజ్ఞ చేసిరి.

24-11-27 న బొల్లారం చౌరస్తా దర్గాజీలో నాయకులొక చిన్న సభ గావించి అచట అహింసా ధర్మముపదేశించుటకు నాకు ఆహ్వానించిరి. అహింసా ధర్మమును, మనుష్య ఆరోగ్య ఆహారమును, గూర్చి ఉపన్యసించిన తరువాత వారిలో నుండి ముగ్గురు నాయకులు శ్రీ ... రంగయ్యగారు నేటినుండి దేవతలకు పశువుల బలి నియ్యబోవుట లేదు గాక తమ జీవితమున్నంతవరకు పశువులను హింసించమని ప్రతిజ్ఞ చేసిరి ... గూర్చి ... కలుగుచుండెను ... ప్రచారకుడు

ప్రచారకుడు

స్థానిక వృత్తాంతములు

దక్షిణ ప్రజాసంఘము

...సేనతో నొక సంఘము ఔరంగాబాదు జిల్లాలోని పైఠను (ప్రతిష్ఠానపురము) నందు స్థాపితమైనది. "ప్రజలయొక్క న్యాయమైనట్టియు శాసనబద్ధమైనట్టియు హక్కులకు కలుగుచున్న భంగమును తొలగించుటకై సక్రమమైనట్టియు శాంతిబద్ధమైనట్టియు పద్ధతులద్వారా ప్రయత్నించుట, ఈ సంఘముయొక్క ముఖ్యోద్దేశము" అని నిజాంవిజయ పత్రిక వ్రాయుచున్నది. సంఘమువారు తమ నియమములను మహారాష్ట్ర భాషయందు ప్రకటించినట్లు తెలియుచున్నది.

మహారాష్ట్ర ఆంధ్రచరిత్రములందు పశ్చిమ చాళుక్యులయొక్కయు ఆంధ్ర శాతవాహనుల యొక్కయు రాజధానియగు పురవరమునుండి వెలసిన సంస్థ అభినందింపదగి యున్నది

గుల్బర్గా న్యాయవాదుల అభియోగముల విచారణ

హైకోర్టునందీ యభియోగము ప్రతిదినము నడచుచున్నది. రెండు అభియోగములలో పిర్యాదీల సాక్ష్యము పూర్తియైనది.

విద్యాశాఖాధికారులను న్యాయముగా కలుసుకొను ... లేదో జరుగుచున్నది ... ఎ తక్కువ సత్యము.

ప్రభువుగారి బొంబాయి ప్రయాణము

మహా ఘనతవహించిన మన ప్రభువుగారు బొంబాయికి విచ్చేయుచున్నారని తెలియుచున్నది.

అకోలా బ్రాహ్మణ మహాసభ

ఈ మహాసభకు హైదరాబాదు నగరమునుండి ప్రతినిధులుగా వెళ్ళుటకు శ్రీ దేశభక్త వామనరావు నాయకుగారును, శ్రీ లక్ష్మణరావు ఫాటకుగారును ఎన్నుకొనబడి యున్నారు.

నిజాం రాష్ట్ర కన్యాశాఖీయుల మహాసభ

ఇది రాబోవు ఆదివారము (శుక్రవారము...) గవర్నమెంటు ... [... యస్. ...] యందు శ్రీయుత దేవరావు మహాశయుని అధ్యక్షతతో సమావేశము కానున్నది. అనాటి అఖిల భారత కన్యాశాఖ మహాసభకు ఈ రాష్ట్రమున నొక ప్రాంతిక శాఖ ఏర్పాటుచేయబడనున్నది. శాఖీయులందరు సమావేశమై పాల్గొన ప్రార్థితులు. అని నిజాంవిజయ పత్రిక ప్రకటించుచున్నది

ఆర్మూరు మున్సిఫ్

మౌల్వీ మీరు హుస్సేనలీ సా॥ బి. ఏ. ... నుండి ఖుర్దాది ౧౫ వ తేదివరకు సెలవొసంగబడినది. వారి స్థానమున మౌల్వీ మహమ్మదు ముహీయుద్దీను సా॥ పనిచేయుదురు

ఉస్మానియా కళాశాల బహుమానోత్సవము

ఈ సభ మహారాజా బహదూరు, యాజమాన్యమున ... [illegible]

ఒక యాత్రికుని ఆగమనము

ఖైరొడ్డిక్ అనుపేరు గల ఒక పహిలవాను కాలినడకన ప్రపంచయాత్ర చేయుటకై బయలుదేరి ఆఫ్ఘనిస్థానము, ఢిల్లీ మార్గముగ ఇచ్చటికి వచ్చియున్నారు

ఇంగ్లీషు లెక్చరార్

సిటీ కాలేజి యుపాధ్యాయులగు ... రాఘవన్ బి. ఏ. బి. టి. ... కాలేజినందు ఇంగ్లీషు లెక్చరారుగ నియమింపబడిరి.

హైకోర్టు గస్తీ

౧౩౩౭ ఫ ఆరంభమయినది కొత్వాలి పట్టణ రిజిష్టరులు తాలూకా న్యాయస్థానములలో మొహరులు చేయించుకొనుచున్నారు. ౧౩౩౫ ఫ గస్తీ నిషాన్ [౧౦] న వ్యతిరేకముగ కొన్ని కోర్టులు వేలాదారులు పోలీసు పట్టీలకు మొహరు కొట్టించినందుకు ఫీసు (మొహరానా) తీసుకొనుచున్నట్లు హైకోర్టు వారికి తెలియుచున్నది కనుక మున్సిఫ్ సాహెబు లీవిషయమున శ్రద్ధవహించి యీపని తప్పకుండ చేయించవలయును. ఇక దీనికి వ్యతిరేకముగ జరిగిన అనేకదావాలు తొలగింపబడుటయేగాక న్యాయస్థానమున ... ఫిర్యాదులపైనకూడ బాధ్యులుండి తీరుదు

నజంజియ్యుత్తు నాజిం

నవాబు కమరత్ నవాజుజంగు బహదురు తిరిగి తమ యుద్యోగపదవి స్వీకరించిరి

పురపారిశుద్ధ్య సంఘ ప్రకటన

పట్టాయి పరిసరములలోనున్న గృహములన్నియు ఒక ... లోనున్నము వేసి పరిశుభ్రము చేయవలయును లేనిచో న్యాయస్థానమున శిక్ష విధింపబడును

గోదావరిపై వంతెన

నాందేడులో గోదావరినదిపై వంతెన కట్టుటకై తాత్కాలికముగా వారికి నా లక్షలకు కంట్రాక్టు నొసగబడినది. స్తంభములు సిద్ధమయినవి. పని త్వరలో ప్రారంభింపబడును.

ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవము

రేపు (గురువారము) ... గంటలకు పూర్వాహ్ణమున నగరమునందలి ... ఉస్మానియా విశ్వవిద్యాలయము చాన్సెలరగు మహారాజా కిషన్ ప్రసాదు బహదురు యెమినెన్సు ల్షతే యాజమాన్యమున పట్టప్రదానోత్సవము జరుగును. నవాబు హైదరు నవాజుజంగు బహదురుకు గౌరవ ఎల్. ఎల్. డి. డిగ్రీ యొసంగబడును. ఈ యుత్సవమునకు ... వారి ... టికట్టు ...

అపరాధపరిశోధక శాఖాధ్యక్షులు

... [illegible]

మహారాజా బహదూరు

ఆదివారమునుండి మహారాజా కిషన్ ప్రసాదు బహదూరు యెమినెన్సు ల్షతే అల్వాలునందున్నారు

... [illegible]

న్యాయస్థానముల కాలము

వేసవివలన నగరమునందలి న్యాయస్థానముల కాలము ౧౧ గంటలనుండి ౫–౩౦ వరకు నిర్ణయింపబడినది

ప్లేగురిపోర్టు

హైదరాబాదునందు ౭ ఆబాన్ (౧౩౩...) న ... వ్యాధిగ్రస్తులయి ౭ గురు మరణించిరి. సికింద్రాబాదునందు అదే ... ౮ గురు వ్యాధిగ్రస్తులై ౫ గురు మరణించిరి

అంబాల

(స్వకీయ విలేఖరి)

సదరు మొహమెదియాం, మొహమెదియా జిల్లా గార్డ్ ఆగమనవార్త

ఈ గ్రామము హుజూరాబాదు తాలూకాలో చేరినది. పూర్వము ఇచ్చట తహసీలు, సివిలు కచేరీలుండెను. ప్రస్తుతము ... ప్రాథమిక పాఠశాల, తెలుగు బాలికా పాఠశాలలు గలవు. ప్రాథమిక పాఠశాల పూర్వపు తహసీలు కచేరియందే గలదు. దీనియందు స్థానిక పత్రికలు ... ప్రత్యేక ... ఏర్పడుచున్నది. ... పత్రికల అభివృద్ధి చేయుటయందు తమ శ్రద్ధ వహించి సౌకర్యములను కలిగించిన జిల్లా విద్యాశాఖ మొహమెదియాలకు మౌల్వీ ... అహమదు బి. ఏ., బి. టి. గారి ... ఇచ్చట జరుగుచున్న పనిని పరిశీలించుటకై మొహమెదియా తాలూకాకు, సదరు మొహమెదియా తాలూకా గారును విచ్చేయుదురని వారి ... ౧౬ వ తేదిన ఇచ్చటికి విచ్చేసిరి. హుజూరాబాదునుండి ... విద్యాశాఖ నాజరులగు మౌల్వీ అబ్దుల్ రషీదు సా॥ గారు పై అధికారులను ఇచ్చటికి తీసికొని వచ్చుటకై తగు ఏర్పాట్లు చేసికొనుచుండిరి. ఇచ్చట ... ములు చేయుచుట ... వారికి తగు ఏర్పాట్లు గావించుట యందును ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులగు మౌల్వీ మహమ్మదు ... సా॥ గారు మంచి శ్రద్ధ గైకొనిరి. ... పై అధికారులు ... తేదిన హుజూరాబాదు ... విచ్చేసి ... పాఠశాలలను ... విచ్చేసి పాఠశాలయందలి పరిశ్రమలను ... చున్నది

హుజూరాబాదు

ఇచ్చటి విద్యాశాఖ నాజరు ... ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులగు మౌల్వీ మహమ్మదు ... సా॥ ... ౧౬ ... తేదిన ... విద్యాశాఖ నాజరు అగు మౌల్వీ మహమ్మదు అబ్దుల్ రషీదు సాహెబు గారిచే స్వీకరించిరి;

ఇచ్చటి తహసీలుదారు ... మౌల్వీ మహమ్మదు ... సా॥ గారు విచ్చేసి ... నెల దినములనుండి పని చేయుచున్నారు

రాయలుకమిషన్

భారత కార్మికులు

అఖిలభారత ట్రేడు యూనియను కాంగ్రెసు కార్యదర్శులు ఈ అల్లరాయలు కమిషనును భారత కార్మికు లెంతమాత్రము సహకరించరని తెలుపుచున్నారు.

యూరోపియను సంఘము

కలకత్తా యూరోపియను సంఘమువారు రాయలుకమిషనును బాగుగను బ్రోత్సాహపరచుమనియు కమిషను విధానముగూర్చి వివరముగ వెలియజేసిరి.

బర్కెనుహెడ్ ప్రభువు

ఇండియా మంత్రులగు వీరు చేయదగిన చాకచక్యములన్నియు జేయుచున్నారు. వీరు కార్మిక నాయకులతో సిఫారసులను పార్లమెంటు ఆలోచించునపుడు ఇండియను కమిటీ పార్లమెంటు సెలెక్టు కమిటీతో కూర్చుందురని అనిరట, కాని వారు చెప్పినదొకటి, ప్రభువుల సభలో చేసిన దొకటియట. ఇందువలన కార్మిక పక్షమువారు కోపావేశముతో నున్నారు. సకలత్వాలాగారితో కలసి బర్కెనుహెడ్ ప్రభువు గర్వభంగము చేయుటకు ప్రయత్నించెదరట.

ప్రభువులసభ ఆమోదము

రాయలుకమిషను బిల్లు ప్రభువుల సభయందు నిరాక్షేపణగ ఆమోదింపబడినది.

ల్యాన్సుబరీగారు

వీరు కమిషనును బహిష్కరింప కూడదని హితవు గరపుచున్నారు. రాయలుకమిషను తీర్మానములు పార్లమెంటులో ఆలోచించునపుడు పార్లమెంటు సెలెక్టు కమిటీతో పాటు ఇండియను కమిటీకూడ కూర్చుండవచ్చునని బర్కెనుహెడ్ ప్రభువు చెప్పినారని పేరుకొనుచున్నారు. "కమిటీవారు రాయలుకమిషను నివేదికను పరీక్షించవచ్చును. ఇండియను కమిటీకి నెక్కువ అధికారమివ్వబడు" నని బర్కెనుహెడ్ ప్రభువు అన్నారు కాన ఇండియను కమిటీ వారు తమ విధానమును తయారుచేసి తెలుపవలయునని ల్యాన్సుబరీగారు చెప్పుచున్నారు. అయినను ముఖ్యులగు కార్మిక నాయకులు ఇది మోసమనియు, దీనిని యెంతమాత్రము నమ్మరాదనియు నుడువుచున్నారు.

కమిషనుఖర్చులు

కమిషనుకగు ఖర్చులు భారతీయులే భరించవలయుననియు, ఆంగ్ల ప్రభుత్వమువారు ౨౦౦౦ వేల రూపాయలు మాత్రమే యిచ్చుటకు దలంచిరనియు కామన్సు సభలో వింటర్టను గారు చెప్పిరి.

కామన్సుసభ

కమిషను బిల్లు కామన్సు సభయందుకూడ ఆమోదింపబడినది. మెక్డొనాల్డుగారును, ఆలివియరు ప్రభువును, లోకి మర్యాదగా మురవనే కలసిపోయిరి. మెక్డొనాల్డుగారు భారతీయుల యుబ్బించుటకై సెలెక్టు కమిటీపై మార్పులు చేయవలెనని పట్టుబట్టిరి. సకలత్వాలాగారు బిల్లును అభిషేకించుచు మాటలాడిరి. వాల్డ్విన్ గారును సకలత్వాలాగారిని పరిహసించి సంతృప్తి జెందిరి

శ్రీనివాసయ్యంగారి ప్రచారము

ఈ కమిషనును బహిష్కరించవలయునని డాక్టరు శ్రీనివాసయ్యంగారు తమిళనాడునందంతట విరామములేకుండ ప్రచారము గావించుచున్నారు.

దివాన్ చమన్లాల్ గారు

వీరు భారతీయులను సైమను కమిషను బహిష్కరణమునకు తోడ్పడుటకు కోరుచున్నారు. వీరు ఇండియను ట్రేడు యూనియను పక్షమున పదివేల రూపాయలు ప్రోగుచేసి ఈ సంఘముయొక్క కేంద్రములు స్థాపించెదరట.

నెహ్రూగారి ఆశ

పండిత మోతీలాలు నెహ్రూగారు కాంగ్రెసు కార్యదర్శికి కేబలు నంపిరి. అందు వారు తామింకను రెండునెలలు యూరోపు నందుండెదమనియు, జవహరిలాలుగారు కాంగ్రెసుకు వచ్చెదరనియు, కార్మిక పక్షమువారి నమ్మకము లేదనియు, భారత దేశమున ఆందోళనము జరిగినచో యేమయిన ఆశ గలదనియు సూచించిరి.

టైమ్సుపత్రిక

ఈ నైనిక పత్రిక కమిషనును స్వాగత మొసంగుటకును, అపనమ్మకములు విడచి పార్లమెంటు ప్రసాదము స్వీకరించుటకును, భారతీయుల కోరుచున్నది.

ఫార్వర్డు

"భారత దేశమిపుడు పరీక్షింపబడుచున్నది. కాన ప్రపంచమునకు జాతులగూర్చియు, న్యాయాధిపతులగూర్చియు, తన అభిప్రాయము తెలుపవలయును. బర్కెనుహెడ్ ప్రభువునకు తగు జవాబొసంగవలయును".

"సండేటైమ్సు" పత్రిక

"భారతదేశము బ్రిటిషువారి విదేశ విధానమునకు కేంద్రము. భారత దేశములో మా పరిపాలనము సామ్రాజ్య సంస్థానమునకు పునాదివంటిది. మేము పరిపాలించ దలంచితిమి. మాదారు తొలగినచో భారతదేశము అరాజకమగును" అని కమిషనుగూర్చి చర్చించి వ్రాయుచున్నది.

మాలవ్యాగారి సూచన

పండిత మదనమోహన మాలవ్యాగారిపుడు అసహాయోద్యమ పద్ధతి నిచ్చుచున్నది. వారు సైమను కమిషను బహిష్కరించుటయే గాక వన్నెలొసంగకూడదనియు, బ్రిటిషు వస్తువులు బహిష్కరించవలెననియు భారతీయులను కోరుచున్నారు. ఇంతియగాక వీరు అలహాబాదునందు డిసెంబరు ౧౧వ తేది ౧౨వ గురు నాయకుల సభ సమావేశపరచి కాంగ్రెసును సంపూర్తిగ భారత దేశ ప్రతినిధి సభనుగూర్చి రాజ్యాంగ విధానము నిర్ణయించుటకై కోరుచున్నారు.

జిన్నాగారు

వీరు బర్కెనుహెడ్ ప్రభువుగారి యుపన్యాసములవలన భారత దేశమునకు రాజ్యాంగ విధానములో పాల్గొనుటకు సాధ్యములేదని సంపూర్ణముగ గోచరమగుచున్నదనియు, కనుక కమిషనుతో నెట్టి సంబంధము నుంచుకొనవలదనియు, యెట్టి రూపముననైనను సహకారము చేయరాదనియు సూచించిరి.

మదరాసు కాంగ్రెసు

సన్మాన సంఘ సభ్యులు

రు ౨౫ చెల్లించిన సభ్యులకు కోశాధిపతి సంతకముతో రశీదులు పంపబడుచున్నవి. డిసెంబరు ౫వ తేదిలోపుననాదకపోయిన శ్రీ. బాల సుబ్రహ్మణ్యం కోశాధిపతి, మైలాపూరునకు వ్రాసికొనవలయును.

ప్రేక్షకుల టిక్కెట్లు

ఈ టిక్కెట్లు వివిధ తరగతులుగ నుండును. చెన్నపురి పాంటు రోడ్డు కాంగ్రెసు ఆఫీసునందేగాని, కాంగ్రెసు మందిరము దగ్గర కాని. డిసెంబరు మొదటి వారము నుండి అమ్మబడును.

ప్రదర్శనము

కాంగ్రెసు జరుగు సందర్భమున అఖిల భారత వ్యవసాయిక పరిశ్రామిక ఖాదీ శాస్త్ర ప్రదర్శనము జరుగును. ప్రదర్శనశాల స్థలములకొరకు వెంటనే దరఖాస్తు పంపుకొనవలయును. ప్రదర్శనమునకు చిత్రపటములును, కళా నైపుణ్యములుగల యితర వస్తువులును పంపగోరువారు "జి. కృష్ణారావు" కిలబర్లీ, కీల్పాక్, వి. సి. రంగస్వామి, మైలాపూరు, చెన్నపురికి పంపవలయును. రు ౧౦ చెల్లించినవారు ప్రదర్శన కమిటీ సభ్యులు కావచ్చును. ప్రదర్శనశాలయందు ఉచితముగ నానావిధ పరిశ్రమలకొరకు నొసంగుటకు కొంత స్థలము కలదు. దానికొరకు వెంటనే దరఖాస్తు పంపుకొనవలయును.

రైల్వే స్టేషనులనుండియు, పడవల నుండియు సామానులను తెచ్చుటకు మద్రాసు మూర్ స్ట్రీటులోనున్న సుగేశను అండు కంపెని వారు నియమింపబడినారు.

జాతీయ మహాసభ ప్రారంభమగు తేది

అఖిల భారత జాతీయ మహాసభ యొక్క ౪౩వ సమావేశము డిసెంబరు నెల ౨౬ తేది ప్రారంభమగును. ఆతేది నుండి రెండు మూడు రోజులవరకు సమావేశములు జరుగును. విషయ నిర్ధారణ సభ డిసెంబరు ౨౪, ౨౫ తేదిలయందు జరుగును.

మెక్డొనాల్డుగారు మాంత్రికులు

బి యస్. భరూచగారు మెక్డొనల్డుగారి ఉపన్యాస ధోరణిబట్టివారు రాజకీయ మాంత్రికుడని విదితమగు చున్నదనియు, కనుక భారతీయులు వారి యుపన్యాసము బాగుగ చదివి కనులు విప్పవలయుననియు, గాఢ నిద్రనుండి మేల్కొని స్వదేశోద్యమమునకు తోడ్పడవలయుననియు, యుద్బోధించుచున్నారు.

ఖిలాఫత్ కమిటీ

ఖిలాఫత్ కమిటీసభ్యులు భారతదేశ రాజ్యాంగము నిర్ణయించుటకు విదేశీయులకు సాధ్యము లేదనియు, గాంధీగారి కాంగ్రెసుయే తమను సంతృప్తి పరచుననియు, ప్రకటించిరి.

విశేషములు

తోకలు పీకివేయుట

పశువులకు బాధకలుగకుండ మాంసమునకు తగుల కుండ తోకలను పీకివేయుట కొరకు మరము క్రొత్తగా లండనులో కనిపెట్టిరి. దానిని మొన్న లండనులో జరిగిన జంతు ప్రదర్శనములో ప్రదర్శించిరి.

అమెరికా పరిస్థితులు

అమెరికాలో శాకీ మనిషిని దగ్గరనుండి అం దరును మోటారుపైన వేడిరిగదు. [illegible] ఎంగ్లండ్, శాకీకి ప్రతిదినము రు॥ ౨౦ ల కూలి యివ్వబడును. ఏమి చేయలేని వాడు కూడ రు॥ ౧౨, ౧౫ సంపాదించును. రెండణాలున్నరతో ౪౦ మైళ్లు ప్రయాణము చేయవచ్చును. గాలను పెట్రోలు ఖరీదు పదిఅణాలు.

చికాగో దైనిక పత్రిక

చికాగో ట్రిబ్యూను పత్రిక దినమునకు ఆరు లక్షల కాపీలు ప్రకటింపబడును. మన ఆంధ్రపత్రికల కుండు చందాదారుల సంఖ్య దానితో పోల్చి చూచిన నాస్తి మశకాంతర న్యాయముగ నన్నట్టును.

అమెరికా భాగ్యము

అమెరికా సంయుక్త రాష్ట్రములలో పదకొం డుకోట్ల డెబ్బది లక్షల ప్రజలకు ౧౯౨౬ సంవత్సర మున ౯౦౫౦ కోటల రూపాయిల ఆదాయము వచ్చి నది.

రు॥ ౯ వేలు వెచ్చించి క్షౌరము చేయించు కొనుట

జోధ్‌పూరు రాజాగారొకరు ఒకసారి బొం బాయినుండి క్షౌరము చేయించుకొనుట కొక మంగ లిని పిలిపించిరట. వానికి ప్రథమ తరగతి రైల్వేఖర్చు లును, ప్రయాణపు ఖర్చులకుగాను రు॥ ౨౦౦ లు నొ సగబడెను. అతడు జోధ్‌పూరు చేరినపిమ్మట ఆరో జు రాజాగారేదోపని యుండగ క్షౌరము చేయించు కొనుటకు తీరిక కలుగలేదు. రెండవరోజు ఇటులనే జరిగినది. పిమ్మట రాజాగారు వేటకు వెడలిరి. వేట నుండి వచ్చి జ్వరపీడితులయిరి. ఈరీతి అయుంగలి రాజా గారికి క్షౌరము చేయుటకొరకు మూడు నెలలు వేచి యుండెను. తుదకొకనాడు క్షౌరము చేసిన పిమ్మట మంగలికి దినము ౧కి రు॥ ౫౦ లు చొప్పున ఫీసును, క్షౌ రము చేసినందుకు గాను రు॥ ౫౦౦ లు మొత్తము తో ముట్టచెప్పబడెను.

ప్రాణదాన యంత్రము

ఒక స్విస్సు దేశీయుడీ యంత్రమును కనిపెట్టెను. దీనిని మృత్యుప్రవేశముచేయు బడు [illegible]

నీటిపైపోవు ట్రాముబండి

డెనుమార్కు దేశీయుడొకడు కనిపెట్టినాడు. ఇది [illegible] పోవును. దీని పరుగెత్తుటకు ఒక యంత్రము అమ ర్చబడినది. ఇది సముద్రములో [illegible] వేగముగా పోవును.

అమెరికాలో తంతి

ఒక న్యూయార్కు నగరమునందే గత సంవ త్సరము ౧ కోటి ౧౫ లక్షల సార్లు మాట్లాడబడినది. తంతి కార్యాలయమునకు ౪౫ కోట్ల రూపాయల ఆదాయము వచ్చినది.

గొప్ప గడియారము

న్యూయార్కు నగరమునందలి ఒక కంపెని వారి భవనమునకు ఒక పెద్ద గడియారము తయారు చేయబడినది. దానిపొడుగు ౨౭ అడుగులున్నర గల దు. నిమిషముల తెలుపుముల్లు ౧౩ అడుగులును, గంటలు తెలుపుముల్లు ౧౦ అడుగులును, గలదు. ఇది విద్యుచ్ఛక్తి ద్వార నడుచును. ఈ ముల్లులు పగ లెల్లను తెల్లగను, రాత్రి వెలుతురుగను, కనబడును. ఈ గడియారము ౨౫౦ అడుగుల యెత్తుపైన నుంచ బడును.

అంజూర వృక్షము

కాలిఫోర్నియా (అమెరికా) నందొక తోట లో పెద్ద అంజూరచెట్టు గలదు. దీని నీడలో వేయి మంది కూర్చుండవచ్చును. ఇది ప్రపంచములోన గొప్ప అంజూరచెట్టు అని తలంపబడు చున్నది.

విచిత్రమగు రబ్బరు

బుడాపెస్టులో నొక డాక్టరు రబ్బరును పలు చన చేయుటకు కనుగొనినాడు. ఈ రబ్బరు చాల పలుచనై యుండుటయే గాక, బలము కలదిగ కూడ నుండునట. ఈ రబ్బరు చింపుటకు సాధ్యపడదు. దీనిని డన్‌లాపు కంపెనివారు కొనియున్నారు.

ఒకఅణాలో ఫోటో

రష్యా దేశమునందొక యువకుడు ఒక యంత్ర ము తయారు చేసియున్నాడు. ఛాయాపటము కోరు వారు ఆ యంత్రము వద్దకుపోయి దానిలో ఒక అణా బిళ్ల పడవేసి తమ పటము గైకొనవచ్చును. ఈ యంత్ర ముద్వారా యెనిమిది నిమిషముల పటములు తయారగును. దీనిపేరు "ఫోటోమేటన్"

అమృతము

స్విట్జర్లండు దేశములో నొక వైద్యుడు ఒక పానకము తయారు చేసియున్నాడు దాని నుపయో గించిన ఆయువు వృద్ధియగునట. దీని [illegible] ... చేయుచున్నారట

దూది పగులుట

[illegible] స్థానమునుండి [illegible] సంవత్సరము [illegible] విదేశములు [illegible] 727 [illegible]

నదిని పర్వతముపైకి గొనిపోవుట

అమెరికా దేశీయుడొకడు కొలరెడో నదిని సముద్రమునకు ౧౫౦౦ అడుగుల యెత్తుగల పర్వతముపైకి తీసుకపోవుటకై మాటయిచ్చి యున్నాడు. ఈ ప్రారంభమయినది పది సంవత్సర ములలో ముగియునని అనుకొన్నారు. ఇతడు సముద్ర పు యొడ్డున పెద్ద తటాకము నిర్మించినాడు. దానిలో నదినీరు ప్రోగగును. అటనుండి పర్వతముపైకి గొంపో బడును.

మోటారుబండ్లకు శిక్ష

కాలిఫోర్నియాలో మోటారుబండ్లు అతివేగ ముగ తోలుటచే ప్రాణాపాయము కలుగుచుండుట చే ప్రభుత్వమువారు మోటారుబండ్లు తోలువారికి పైనశిక్ష విధించుచుండిరి. దానివలన అజాగ్రతగ తోలుట మానలేదు. అందుచే అచటి ప్రభుత్వము వారి పుడు అజాగ్రతగ తోలుడిన మోటారుబండికే పట్టు కొని కొన్నాళ్లు తమవద్ద నుంచుటకు తీర్మానించిరి.

భార్య ముక్కుకోయుట

ఒకడు బొంబాయి రాష్ట్రములో భార్య ప్రవ ర్తనమున కనుమానించి ముక్కు కోసెను అతనికి న్యాయస్థానమువారు ఏడు సంవత్సరముల శిక్ష విధిం చిరి.

నోటీసు

సికింద్రాబాదు డిస్ట్రిక్టు మునిసిఫ్‌గారి కోర్టులో

స్మాలుకాసు దావా నెం 842 of 1927 గంపా వెంకయ్య, తండ్రిపేరు చంద్రయ్య కట్ట ల వర్తకుడు. జేమ్సుబజారు సికింద్రాబాదు వాది.

Versus

లవణం చిన్నకిష్టయ్య బట్టల వర్తకుడు వయస్సు షుమారు 40. కాపురముపేట భోన గిరితాలుకా నల్లగొండజిల్లా ప్రతివాది.

ఖాతా బాకీక్రింద రావలసిన హాలీ రూ 204-8-) లకు ప్రతివాదిపైన వాది తెచ్చిన దావా 15 12 కు [illegible] బ పది [illegible] దా [illegible] అదినముత విచా [illegible]

సికింద్రాబాదు
ది 28-11-27

Sd
[illegible] వకీలు

గ్రామ సమాచారములు

పాల్వంచ సంస్థానము

(ఒక విలేఖరి)

కాలస్థితి

ఈ మధ్య జిల్లాకు ప్రాంతమున తుఫాను వీచిన సమయమున ఈ వైపుల ఆ మూడు రోజులు వర్షము పరిమితముగా కురిసి మనకు మాత్రము పెట్టెను. కోతకు సిద్ధముగా నున్న వరిపైరులు చెడిపోవునని రైతులు చాలా భయపడిరి. దరిమిలా బూర్గంపాడు ప్రాంతములందు కుంభవర్షమే కురిసెను. ప్రస్తుతము అన్ని పైరులు చక్కగా నున్నవి. మిగుల చలి విస్తారముగా నున్నది. అచ్చటచ్చట చలి జ్వరములు పొడసూపుచున్నవి.

తాలూకాతహశ్శీలుదారు బదిలీ

సుమారు ౪, ౫ సం॥ల నుండి ఈ తాలూకా తహశ్శీలుదారుగా నున్న షాయిక్ హుసేన్ సాహెబ్ జిల్లాలో ఉన్నతోద్యోగమునకు బదిలీ కాబడి వెళ్లు సందర్భమున బూర్గంపాడునందు, వారి మిత్రులు, ఉద్యోగస్థులు, నగర ప్రముఖులు పెక్కు ఫలహారాది సత్కారము లొనరించి గౌరవించిరి. వీరి పరిపాలన, దయాళుత్వము శాంత స్వభావము ప్రజాభిమానమును బడసినవి. ఇట్టి సహోద్యోగులు [illegible] కేవలము సలంకరించి యుండవలెననుట అతిశయోక్తి గాదు. ప్రజాపక్షపాత మేమియు లేక రైతులకు మహోపకారము లొనరించిరి. వీరు భద్రాచలక్షేత్ర శ్రీరామనవమి సందర్భమున వీరు చేసిన సౌకర్యములు, సేవయు వారము. ఇట్టి ప్రజోపకార పరులగు వీరి బదిలీ వార్త విని నప్పుడు సంస్థాన ప్రజలలో కంటతడి పెట్టని వారొక్కరైనను లేరనుట అతిశయోక్తి గాదు. ఇట్టి మహనీయు లున్నతోద్యోగ మలంకరించుట సంతసమే గాని, అట్టివారు మా సంస్థానమును వీడవలసి వచ్చినందుల కెంతయు విచారకరము.

కుక్కునూరు సభలు

ఈ మధ్య సుప్రసిద్ధులగు శతావధాని వేలూరి శివరామ శాస్త్రిగారి యధ్యక్షత క్రింద జరిగిన, గ్రంథాలయ వార్షికోత్సవ సభ, సంస్థానాంధ్ర జన సంఘ ప్రారంభోత్సవ సభ ప్రజలలో చాల యుత్సాహమును కల్గించుటకు తోడ్పడెను. వీరట నాలుగైదు దినములుండిరి. ముఖ్య గ్రామముల సందర్శింప నెంచిరి గాని వ్యవధి లేకపోవుటచే ఇంటికి వెళ్లిపోయిరి. తిరిగి మరియొకమారు సావకాశముగ వచ్చెదమని సెలవిచ్చిరి. వీరి రాక వలన సందర్శన సదుపదేశములు ఈ సంస్థానాంధ్రోద్యమమునకు పునాదియయ్యెను. ఈ సంస్థానాంధ్రులు వారి యాశయముల గ్రహించి నిరంతర కృషి సల్పెదరు గాక.

శ్రీ వెంకట్రామ నృసింహరాయాంధ్ర భాషా నిలయము అశ్వారావు పేట

ఈ మధ్య శ్రీ డాక్టరు బొబ్బారావు గారిచే స్థాపింపబడిన ఈ గ్రంథాలయ ప్రారంభోత్సవము జరుపబడినది. ఈ సంస్థానమున ఇది మూడవ గ్రంథాలయము. ప్రథమ గ్రంథాలయమగు బూర్గంపాడు గ్రంథాలయమంత కంటెను ఉత్సాహము వెనుకబడి యుండుట విచారకరము. ఈ గ్రంథాలయముల కార్యనిర్వాహకులు తగిన శ్రద్ధవహించి వీని యభివృద్ధికి పాటుబడ వలసినదని గాక, ప్రభువుల పోషణాదరణలతో ఈ భాండాగారములు సర్వజనోపకారులై చిరకాలము వర్ధిల్లు గాక.

నలగొండ

(స్వకీయ విలేఖరి)

అప్పాసి. మొహతెమిమాంగారికి ప్రాణభయము

24—11—27, గురువారమునాటి యుదయము పది, పదకొండు గంటల మధ్యకాలమున, ముఖ్త్యారు అలిఖాన్ అను సత్తేదారొకడు, ఎం. డి. గాడ్గిల్ మొహతెమిమాం అప్పాసీగారి బంగళాకు వెళ్లి కొన్ని రహస్యములు మాటలాడవలసి యున్నవని, మొహతెమిమాంగారిని ఏకాంతమునకు రమ్మని వేడెను. కాని మొహతెమిమాంగారప్పుడు ఇతర మదద్గార్లతో మాటలాడుచుండుట బట్టి బయటికి రానొల్లక, ఆ రహస్య ప్రసంగమును బహిరంగముగనే తెలుపవలసినదని సత్తేదారును అడిగిరి. సత్తేదారు అందులకియ్యకొనక ఏకాంతముగనే మాటలాడ దలంచుటచే అంతకు పూర్వము గదియందున్న మదద్గార్లు బయటికి వెళ్లి వసారాలో నిలువబడియుండ, ముఖ్త్యారు ఖానుడు గది ప్రవేశించెను. పాపము మొహతెమిమాంగారది యేమి రహస్యమో యని తలచుచుండిరి. కాని వారికి యాశాభంగము కలిగినది. "నీవు నాకు పనులివ్వని కారణమున నిన్ను చంపెదన"ని ఖాను పలికెనట. ఖానుగారి మాట వినిన తోడనే మొహతెమిమాంగారు గది నుండి బయటికివచ్చి, ఆ మాటలనే ఖానుని మరియొకసారి యనవలెనని కోరిరి కాని, అతడట్లు చేయక, పిక్కబలము బుద్ధి చెప్పెను. మొహతెమిమాంగారేమి చేయగలరు? ఇంటి ప్రక్కననే యున్న పోలీసు మొహతెమిమాంగారి ఇంటికి వెళ్లి జరిగిన వృత్తాంతమును నివేదించుకొనిరి. వారావృత్తాంతమును విని రిపోర్టు చేయుమని గాడ్గిల్ గారిని కోరిరి. ఇంతలో కొందరు మహమ్మదీయ సత్తేదారులు, ముఖ్త్యారు అలీ ఖానుని గాడ్గిల్ గారితో క్షమాపణ గోర తోడ్కొని వచ్చిరి. గాడ్గిలు గారు గూడ వ్రాత పూర్వకమైన క్షమాపణ పత్రమిచ్చినచో నేరము క్షమించెదనని స్పష్టముగా జెప్పిరట. కాని ముఖ్త్యారు అలీ ఖానుడు అందులకియ్యకొనలేదు. ఆ కారణమున గాడ్గిలు గారు పోలీసునకు రిపోర్టు పంపుకొనినారు.

ఈ సందర్భమున కింవదంతులకు కొదువుండునా? ఒకడు నిశ్చయముగా జంపు ఉద్దేశముతో ఖానుడు వచ్చెననె, మరియొకడు, ఆయుధపాణియై వచ్చెనని గదా! నిజము దేవునికెరుక. గత సంవత్సరము గూడ నీ మొహతెమిమాంగారిపై హిందూ పక్షపాతులను నెపమున, కొందరు దరఖాస్తుల నిచ్చుకొనగా చివరకు వారి దరఖాస్తు నిర్హేతుకము కాదని విచారణవల్ల తేలినట్లు కర్ణాకర్ణిగ వినియుంటిమి. ఈసారి గూడ, హిందూ పక్షపాతమే ఈ పోరాటమునకు కారణమని వదంతి ప్రబలినది.

పోలీసు వారేమి చర్య తీసికొని యుందురో చూడవలసి యున్నది. నల్లగొండ మాత్రము అట్టుడికినట్లు ఉడుకుచున్నది.

విద్వత్సమ్మాన సభ

ప్రభవనామ సంవత్సర మార్గశిర శు॥ ౫ శుక్రవారమునకు సరియైన సరి ౨౯—౧౧—౧౯౨౭ క్రీ. శ. తేదీన ఉదయము ౮ గంటలకు మొదలు సుప్రసిద్ధ ప్రాచీన గ్రంథములను, శాసనాదులను, నిజాం రాష్ట్ర దేశ పరిశోధకులను నగు శ్రీయుత శ్రీమాన్ [illegible] వెంకటరమణాచార్యుల వారిచే స్వపరిశోధిత నిజాం రాష్ట్రాంధ్ర ప్రాచీనాన్త్య విషయ కోపన్యాసము, పఠితుల చే [illegible] గ్రంథముద్రణా సహాయము, మధిర తాలూకా ఎఱ్ఱుపాలెమునందలి శ్రీమహాలక్ష్మీ [illegible] సభ యందున జరుగును. గాన [illegible] విద్యాభిమానులును తాము సుహృద్బాంధవయుతులై విచ్చేసి సభ నలంకరించి శ్రీ ఆచార్యులవారి యుపన్యాసము విని [illegible] మన్నించవలెను ప్రార్థన.

ఇట్లు

ఎఱ్ఱుపాలెము బుధజన విధేయులు,

౨౦—౧౧—౨౭ మాడపాటి తిరుమలరావు

ప్రోత్సాహకులు.

వ్యాపార రహస్యము

వ్యాపారము వృద్ధియగు మార్గమేది?

పత్రికలలో ప్రకటనవేయించి ప్రచారము చేయుటయే.

కనుక

మా పత్రికలో ప్రకటన వేయించి లాభము పొందుడు.

మా తగ్గింపు ప్రకటన రేట్లకూర్చి నేడే దిగువ విలాసమునకు వ్రాయుడు.

మేనేజరు ప్రకటనశాఖ, గోలకొండ పత్రిక

హైదరాబాదు (దక్కన్.)

నా. గౌరీశంకరవర్మ అండు కో

మావద్ద సంస్కృతాంధ్ర గ్రంథములను వైదిక, జ్యోతిష, వైద్య, నాటక, పద్య కావ్యాదులును, ఇంగ్లీషు, ఉర్దూ, మొ॥లు పుస్తకములును సమస్త గ్రంథములును దొరకును. పుస్తకములను వి. పి., గా పంపగోరువారు సగము సొకము ముందుగ మనియార్డరు ద్వార పంపవలయును. పుస్తకములకు వ్రాయువారు జవాబుకొరకు వ్రాయవలయును. జవాబు కొరకు వ్రాయనివారలకు జవాబు వ్రాయబడదు.

ఆంధ్ర బుక్కు డిపో,

౫౬౬, రెసిడెన్సి పెద్దగడియారం చౌరస్త దగ్గర, హైదరాబాదు దక్కన్



అమృతాంజనము.

అన్ని నొప్పులకు సర్వజాయుధము.

చక్కని డబ్బీ సీసా .. ౧కి రు. ౦-౧౦-౦

డజను డబ్బీలు ... రు ౬-౮-౦

అమృతాంజనము డిపో

౬, ౭ తంబుచెట్టివీధి, మద్రాసు

౧౦౫ పెరిరోడ్డు, బొంబాయి

సులోచనములు.



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా: అట్టిముఖ్య వస్తువు రోగ నివారకమై దోష నివారకమై గాంచుట తనకు యోగ్యులకు విశదమే గదా

అవి మీయొక్కయారోగ్యతకెంత హేతుభూతమో అలోచించితిరా! అట్టి కన్నుల యందెట్టి రోగముండినను చాత్వారము సంభవించునటుండి అతిత్వరగ నలకి పోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నిమ్మళించు మందు యిద్ది! ఈ రోగములు పూర్వమహాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద న్యాయపు రేట్లతో దొరకును.

రావల్ సులోచనములు కంపెని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపెనీ".

యొక్క హిందూదేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన శ్రేష్ఠమైన, మంచి సువాసనగల, అన్ని రకముల తేయాకు తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును,

ఏజంట్— గోవిందలాలు మాళీ

౨౫౬ తామారత్‍స్ట్రీటు సికింద్రాబాదు (దక్కన్)

కాకతీయ గ్రంథమాల

వరంగల్లు

ఈ గ్రంథమాలలోని ప్రథమ సంవత్సర ప్రచురణములగు వసుంధర (నవల) ఆంధ్ర మంత్రులు (చరిత్రము) విక్రమోర్వశీయము (ప్రబంధము) మా చందాదారులకు జనవరి ౧ వ తేదినుండి పంపుచున్నారము. ప్రవేశ రుసుము పోస్టేజీతో గలసి మూడు పుస్తకములకు రు ౩-౦-౦ లు మాత్రమే. కలవు చందాదారులు కాదలచినవారు ఆలసించిన చో నిరుత్సాహ పడవలసివచ్చును. శేషా ద్రి రమణకవులు గ్రంథములన్నియు మా కార్యాలయములో దొరకును.

జేపల్లి వేంకటాచలపతిరావు



విత్తనములు

మొలకలు

టమాట

పలువిధములైన ఓన్, నోల్, పెద్ద మిరపకాయ, గోబీపువ్వు, వంకాయ, మొక్కజొన్న, నోలుకోల్, బెండకాయ, బటాని, టమాట యిం ఇతర కూరగాయ, పుష్పవిత్తనములు మరియు సులభ మిమ్మనిడను తోటలువేయు విధములు తెలుపుదుము. వృక్షముల గూర్చి సలహానిత్తుము వెలలు తెలుపు పట్టిక ఉచితము.

ఎమ్. ఆర్. సిద్ధరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్ (లండన్)

తోటపని సాయ నిపుణుడు

హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్

బులెటిన్ ఆఫీసు సమీపము.

౧౧౨౦ జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

రయ్యత్

(ఉర్దూ వార పత్రిక)

జనవరి ౧౦ వ తేది మొదలుకొని ప్రతి గురువారము హైదరాబాదునుండి వెలువడును ఇందు దేశ వార్తలను, సంస్థానములకు సంబంధించిన విషయములను ముఖ్యముగా రాజకీయ విషయములును, వ్యవసాయ కాలమునకు యోగ్యమగు చిత్రములును, మ్రుద్రింపబడును డబల్ క్రౌన్ సైజున ౧౨ పేజీలతో నుండును. సంక్ష చందా రు ౬-౦-౦ లు

మేనేజర్ రయతు కార్యాలయము


త్రూప్ బజారు, హైదరాబాదు దక్కన్

ప్రభుత్వావసరములు పూర్తిజేయును

ప్రపంచమునందన్ని సంస్థలును డాజు బ్రదర్సు కమర్షియల్ బండ్లను వయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా నందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజన కారియని మీకే తేటపడును. అందుచేతను ఇతర రకముల బండ్లకన్న డాజు బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవనియును, తక్కువ వ్యయముగలవనియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. *The Post Offices at Kingston, Jamaica*; at Bombay, India; at Capetown, South Africa; and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car . . .
Dodge Brothers Touring Car . . . . .
Graham Brothers 1-Ton Chassis . . . .
Graham Brothers 1½-Ton Chassis . . . .
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.
౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కను)

[illegible]

DODGE BROTHERS COMMERCIAL CARS

REG. No. N. 45

REG. No. M. 218

గోలకొండ పత్రిక
శాలిబండ హైదరాబాదు, దక్కను.
సంవత్సరమునకు చందా రు. ౭-౦-౦
అర్థ సంవత్సరమునకు ,, , ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troon Bazaar, Hyderabad.